Regd. No. H/NR 18

ఏడు ప్రతి 50 పైసలు

శుక్రవారం 11-8-1978

మీ ఆధునిక రైసుమిల్లుల
రబ్బరు షెల్లర్లకు
—అత్యధిక దిగుబడులకు—
RAWAL (BOMBAY)
"రావల్"
బొంబై కంపెనీవారి
రబ్బరు రోలర్లనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్స్
సాధు నారాయణరావు & కో
వంతెపేట (ఫోన్ 929) నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ఎం. ఎల్. సి. సంచిక 32

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
ఫోన్ : 849
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు,
ప్రాంశరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.



బడుగు బ్రతుకులలో వెలుగునింపిన దివ్యజ్యోతి
దీనజనసేవలో పునీతుడైన మహనీయమూర్తి
హరిజనోద్ధరణోద్యమ నిరంతర తపస్వి
ఆదర్శశిఖరాల నధిరోహించిన యశస్వి

## స్వర్గీయ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి

## సంతాపసభ

**తే 13-8-78 సాయంత్రం 5-30 గంటలకు**
**వాకాడులో జరుగుతుంది**

## వారి స్మృతి చిహ్నానికి

## ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి

శంకుస్థాపన చేస్తారు

విద్యాశాఖామాత్యులు శ్రీ భవనం వెంకట్రామరెడ్డి
సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు
గృహవసతి శాఖామంత్రి శ్రీ కోనేరు రంగారావు

పాల్గొంటారు. ఈ కర్పూర నీరాజన కార్యక్రమంలో
తాముా పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.

—బాలకృష్ణారెడ్డి స్మారకసంఘం, వాకాడు

# 'వందేమాతరం' మీద ముఖ్యమంత్రి వశీకరణమంత్రం?

అధికారభాషా సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ వందేమాతరం రామచంద్ర రావును నియమించడం చాలామందికి ఆశ్చర్యం కల్గించింది. రాజకీయంగా తనకు బద్ధ విరోధి అయిన వ్యక్తికి మంత్రి తుల్యమైన పదవి ఇవ్వడంలో చెన్నారెడ్డిగారి అంతరార్థం, పరమార్థం ఏమిటా అని రాజకీయపరిశీలకులు తర్జన భర్జనలు సాగిస్తున్నారు.

వందేమాతరం రామచంద్రరావు 'జైంట్ కిల్లర్' అని ప్రసిద్ధి. ఆయన చేతిలో ఒకసారి మాజీ ముఖ్యమంత్రి కె.వి. రంగారెడ్డిగారే ఓడిపోయారు; మరొకసారి డాక్టరు చెన్నారెడ్డి రాజకీయ అజ్ఞాతవాసానికి వెళ్ళిపోయారు. 1962 అసెంబ్లీ ఎన్నికల్లో 'వందేమాతరం' తాండూరు నియోజకవర్గంనుంచి చెన్నారెడ్డితో పోటీచేసి ఓడిపోయినా, ఎన్నికల దావాలో గెల్చి, చెన్నారెడ్డిమీద దెబ్బతీశారు. దాంతో చెన్నారెడ్డి ఆరేళ్ళ అజ్ఞాతవాసం అనుభవించాల్సివచ్చింది.

మొన్న ఫిబ్రవరి ఎన్నికల్లో మళ్ళీ చెన్నారెడ్డిగారితోనే మేడ్చల్ నియోజకవర్గంలో పోటీకి తలపడ్డారు. ఈసారి చెన్నారెడ్డిని ఎన్నికల దావాలో కాకుండా, ఎన్నికలోనే దిగమింగేస్తారని చాలా మంది ఊహించారు. అప్పుడు మామ రంగారెడ్డిగారు ఓడిపోతే, ఇప్పుడు అల్లుడు చెన్నారెడ్డికూడా ఓడిపోగలరని అన్నారు.

ఐతే చెన్నారెడ్డిగారే గెలిచారు. తర్వాత ఎందువల్లనో వందేమాతరం నిశ్శబ్దంగా ఉన్నారు.

ఐతే ఇంతకూ వందేమాతరం రామచంద్రరావుకు ఈ నాలుగు అంకెల జీతం వచ్చే ఉద్యోగం ఎందుకిచ్చినట్లన్నది పెద్ద ప్రశ్న. సమాధానం ఎవరికి తోచిందివారు చెప్తున్నారు. కొందరైతే చెన్నారెడ్డి ఏవో ఉద్దేశాలు అంటగడుతున్నారు. మళ్ళీ ఒకసారి తనమీద ఎన్నికలదావావేస్తే తన రాజకీయ మనుగడకు ముప్పుతెస్తారేమో నని భయంతో, వందేమాతరంను మంచి చేసుకోడానికి చెన్నారెడ్డి ఈ వశీకరణ మంత్రం ప్రయోగించారని కొందరంటారు. ఇది నిజంఅయినా కాకపోయినా, ఈ నియామకం ఇటువంటి ఊహాగానాలకు అవకాశమిచ్చింది. ఐతే మొత్తానికి అగ్గిపిడుగనిపించుకొన్న వందేమాతరంను ఒకేఒక మంత్రంతో లొంగదీసుకొన్నారు ముఖ్యమంత్రి.

'వందేమాతరం' అన్నది ఆయన ఇంటి పేరుకాదు. 1930 ప్రాంతాల్లో వందేమాతరం ఉద్యమంలో అత్యంతోత్సాహంతో పాల్గొన్నవాడు ఆయన. అందువల్ల ఆదొక బిరుదుగా ఏర్పడింది ఆయన పేరుముందు. ఒకప్పుడు ఆయన హిందూ మహాసభలోను, తర్వాత ఆర్యసమాజం లోను ఉన్నారు.

మరొక చిత్రం ఏమిటంటే, వందేమాతరం హిందీ అభిమాని. ఆయన మాతృభాష తెలుగు అయినా, హిందీ అంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. ఇంగ్లీషు వ్యతిరేకతలో లోహియా శిష్యులను కూడా మించిపోయాడు. మరి ఆయన్ని అధికారభాషా సంఘానికి అధ్యక్షుడుగా నియమించడమేమిటి? అధికార భాషా సంఘం ప్రధాన కర్తవ్యం తెలుగును అన్ని స్థాయిల్లోను పాలనాభాష చేయడం. హిందీ ప్రేమికుడైన వందేమాతరం అధికారభాషా సంఘాధ్యక్షుడుగా హిందీని తెలుగును కూడా 'హలాల్' చేస్తాడా?

ఐతే వందేమాతరంగారు ఆ ఉద్యోగంతో, దాంతోపాటు వచ్చేహోదా, సౌకర్యాలు వగైరాలతో తృప్తిపడి చెన్నారెడ్డిగారితో సర్దుకపోతారా? చూడాలి. ఆయన సహజనైజం పోరాటం. చెన్నారెడ్డితో పోటీకి దిగినప్పుడే అన్నారు—ఎన్నికల్లో కాకున్నా ఎన్నికదావాలో అయినా వందేమాతరం గెలుస్తాడని, అసలు ఎన్నిక ప్రచారం ప్రారంభమైనప్పట్నుంచీ ఆయన దృష్టి ఎన్నిక ఫలితంమీదకంటే, ప్రత్యర్థిచేసే తప్పులమీద. ఎన్నికదావాకు సమాచారం సేకరించడంమీద ఉంటుందని ప్రసిద్ధి. అంతటి 'అతిరథభయంకరుడు' చెన్నారెడ్డి గారి వశీకరణమంత్రంతో మేకపిల్ల అయిపోయాడంటే ఏమనుకోవాలి? ★

# రమీజాబీ అరెస్టు-ప్రజల అనుమానం

**మా హైదరాబాదు విలేఖరి**

రమీజాబీ మరొకసారి వార్తల్లో కెక్కింది. ఈసారికూడా సెన్సేషనల్‌గానే వార్తలోకి వచ్చింది. లోగడ—మార్చి 31 తేదీ—హైదరాబాదు సిటీ పోలీసు స్టేషన్లో పోలీసులచేత మానభంగానికి గురి అయిందంటూ పత్రికల్లోకి ఎక్కిన రమీజాబీ ఉదంతంతో నగరంలో అల్లర్లు అంజుకులు చెలరేగి, కడకు చెన్నారెడ్డి ప్రభుత్వానికే ముప్పుదెచ్చేటంత ఉధృతమయ్యాయి. ఆ రమీజాబీనే గతవారం పోలీసులు అరెస్టుచేశారు. కర్నూలుజిల్లాలోని తన స్వగ్రామమైన నందికొట్కూరు నుంచి ముగ్గురు అమ్మాయిలను—మైనరు తీరని యువతులను—హైదరాబాదులో వ్యభిచారవృత్తిలో దింపడానికి దొంగతనంగా తీసుకొచ్చిందని పోలీసు ఆమె మీద నేరంమోపి, అరెస్టు చేసింది. ఆ ముగ్గురమ్మాయిలు హైదరాబాదులో రమీజాబీ స్వాధీనంలో దొరికారని పోలీసు కథనం. ఆ ఆరోపణతో రమీజాబీ మీద కేసు మోపారు; ఆమెను అరెస్టుచేసి కోర్టులో హాజరుపర్చారు. ఇప్పుడామె జుడిషియల్ కస్టడీలో ఉంది.

రమీజాబీ ఎవరో, ఆమెవృత్తి ఏమిటో తెలియకపోయినా, ఈ కొత్త అభియోగం విషయంలోమాత్రం ప్రజలలో అనుమానాలున్నాయి. ఇది నిజమైన కేసుకాదని, ఆమెమీద కక్షతీర్చుకోడానికి పోలీసు బనాయించిన కేసుఅని చాలామంది భావిస్తున్నారు. మార్చిలో జరిగిన గలభాల్లో పోలీసుశాఖ తీవ్రమైన విమర్శకు గురైంది; ఆ అల్లర్లంతా పోలీసులమీదనే గురిచేయబడ్డాయి. తర్వాత ఆ సంఘటనల విచారణకై నియమింపబడిన జస్టిస్ ముక్తార్ కమీషనుముందు ఇచ్చిన సాక్ష్యంలోనూ పోలీసులమీద తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. రమీజాబీ భర్తను పోలీసులు చావగొట్టారని, ఆమెను మానభంగంచేశారని ఇచ్చిన సాక్ష్యాలలో పోలీసుశాఖ అరాచకత్వం బట్టబయలయింది. ఆకమీషను రిపోర్టు ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలోవుంది. అందులో పోలీసును ఘాటుగా విమర్శించారని, తీవ్రంగా మందలించారని తెలుస్తుంది.

ఇప్పుడు రమీజాబీ గుణం మంచిది కాదని నిరూపించడానికి పోలీసు తంటాలు పడుతూంది. ఆమె శీలవతికాదా అన్నది అటు వుంచి, పోలీసువారి కథనాన్ని అంగీకరించి ఆమె శీలవతికాదనే అనుకొందాం. ఐనా ఆమెను పోలీసులు మానభంగం చేశారా, ఆమె భర్తను కొట్టిచంపివారా అన్నది ముఖ్యం. ఈ రెండు నేరాలే జరిగి వుంటే, ఆమె శీలవతి అయినా కాక

—కొరవ 12 వ పేజీలో



# అశ్రుతర్పణం

పేదప్రజల బ్రతుకుబాటలో పూలుపరచిన ప్రేమమూర్తి
వెలివేయబడినవారిని దరిజేర్చిన ధన్యజీవి
మండిపోతూ ఇతరులకు వెలుగును ప్రసాదించే జ్యోతిలా
వెలిగి, వెలిగి, అలసి అరిపోయి
పరమేశ్వరుని జేరుకున్న పరంజ్యోతీ...
మీరులేని

"బాలకృష్ణ సేవాక్షేత్రం"

ఊహించడం చాలా కష్టం

మీ పవిత్ర స్మృతికి అశ్రునయనాలతో శ్రద్ధాంజలిఘటిస్తూ మీ

చదలవాడ వెంకటశేషయ్య గూడూరు
చదలవాడ రాధయ్య ,,
చదలవాడ వెంకటేశ్వర్లు ,,
చదలవాడ కృష్ణమూర్తి నాయుడుపేట

## హైదరాబాదు లేఖ

(2వ పేజీ తరువాయి)

పోయినంతమాత్రాన ఆ నేరాలు మాసిపోవు. రమీజాబీ కేసు సంబంధించినదనే అభిప్రాయం జనంలో రగిల్తే, తరువాతైతన్న అభియోగాలు మరుగున పడిపోగలవని పోలీసు అనుకొంటున్నట్టుంది.

అసలు ఈ నల్లకుంట వ్యవహారానికి అనవసర ప్రాధాన్యం వచ్చిందని, అవిధంగా ఆందోళనలు లేపినారని పోలీసు అభిప్రాయం. దానికి తగిన మందు ఈ అపహరణోదంతంతో వేశామని వారు అనుకుంటున్నట్టుంది. దీంతో ఈ వివాదమంతా సమసిపోగలదని వారి ఆశ.

దర్యాప్తు సంఘం వేదికను పైవారంలో ప్రారంభం కాబోయే శాసనసభ సమావేశాల ముందుంచడానికి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి అయిష్టంగానైనా ఒప్పుకొన్నారు. రమీజాబీ దర్యాప్తు సంఘం ముందు ఇచ్చిన వాఙ్మూలానికి, ఇప్పుడు ఈ తాలి కల అపహరణోదంతంలో పోలీసు ఉన్నతాధికారుల ముందు ఆమె ఒప్పుకొన్నదని చెప్తున్నదానికి చాలా తేడావుంది. విచారణ సంఘం ముందు తానుచెప్పిందంతా ప్రతిపక్షాల ప్రోద్బలంతో-ముఖ్యంగా వక్లీన్ 'ప్రభావం'తో-చెప్పిందేనని ఆమె పోలీసు అధికారులముందు ఒప్పుకొన్నదట. ముక్తార్ కమిషన్ తీర్పు ఏమైనప్పటికీ, ఈ కొత్తకేసులో రమీజాబీని వ్యభిచారిణిగా నిరూపించడానికి పోలీసు శతవిధాలా ప్రయత్నిస్తూంది; పోలీసు దెబ్బలకు చనిపోయినతన్న ఆమె భర్త అహ్మద్ హుస్సేన్ నిజానికి ఆమె భర్త కాదని; ఆమెకు విటులను తెచ్చే దళారీ, దేహపోషకుడు ఆమె విటుడు అయివుండవచ్చునని నిరూపించడానికి పోలీసు ప్రయత్నిస్తూంది. పోలీసుస్టేషన్లో ఆమెను చెరచలేదని, మహా అయితే ఆమె మీద చెయ్యిచేసుకోవటం జరిగుండవచ్చునని పోలీసు కథనం.

హైదరాబాదులో ప్రసిద్ధిచెందిన 'కింగ్ షెహన్‌షా' అని ముద్దుగా పిలవబడే తాడ్నగారు (బ్రోకర్) తనకు రమీజాబీ చాలాకాలంగా తెలుసునని, ఆమెకు తాను చాలామంది విటులను తార్చానని సగర్వంగా కోర్టులో సాక్ష్యమిచ్చాడు.

★

## మేము-మీరు

(3వ పేజీ తరువాయి)

మనశాసనసభ్యులకు, ముఖ్యంగా రెవిన్యూ మంత్రి జనార్దనరెడ్డిని అభినందించక తప్పదు.

నాగులవెల్లటూరు-ఎం. శ్రీనివాసరావు

★ ★ ★

### పి. జి. సెంటరు

పి. జి. సెంటరు ప్రత్యేకాధికారి శ్రీ పి. వి. ఆర్. రెడ్డి వ్రాసినట్లుగా (ఆగస్టు 4) "శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతంలోని అన్నిజిల్లాకేంద్రాల్లో పి. జి. సెంటర్లు ప్రారంభించారని, చివరకు విశ్వవిద్యాలయమున్న చిత్తూరుజిల్లాలో కూడా పి. జి. కోర్సులు చిత్తూరులో ఏర్పాటు చేశారని" వ్యాఖ్యానించారు. కాని చిత్తూరులో ఉండేది విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ మాత్రమే; పి. జి. కోర్సుల కేంద్రం కాదు. ఇట్లాటి సెంటర్లు చిత్తూరులోనేగాక పి. జి. కోర్సుల సౌకర్యంవున్న కావలి, కడప, కర్నూలులోను, యూనివర్సిటీవున్న తిరుపతిలోకూడా ఏర్పాటుచేశారు. ఈ సౌకర్యంవల్ల అనేకమంది పేదవిద్యార్థులకు లాభం కలుగుతున్నది.

ఏమయినా, నెల్లూరుకు పి. జి. కోర్సుల అవసరం ఎంతైనావుంది. ప్రతి ఒక్కరికీ, దూరప్రాంతాలలో చదవాలంటే సాధ్యం కాదు. దానికితోడు పి. జి. కోర్సులకు కావలసిన సౌకర్యాలన్నీ మన నెల్లూరులో ఉన్నాయి.

తిరుపతి — ఎం. శ్రీనివాస్

★


### జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 25-00 |
| 6 మాసములకు | రు 13-00 |
| విడిప్రతి | రు 00-50 |



ఆయిలు ఇంజన్
అమ్మబడును
ఇంద్రజిత్ అనిల్ 8 HP
సుబ్బయ్య
4×8 పంపుసూత్రము తెలిసిన గొట్టాలతో కొద్దిరోజులు వాడినది.
అడ్రసు :
తుమ్మల హజరత్తయ్య
సిద్ధీపురం పోస్టు
పొన్నూరు సుబ్బరామయ్య
కోవూరు తాలూకా నెల్లూరుజిల్లా.

కావలెను
'పండిత' పక్షపత్రికకు పార్టుటైం/ఫుల్‌టైం కాన్వాసింగ్ రెప్రజెంటేటివ్‌లు కావాలి. ఉత్సాహమూ చొరవా కలిగిన స్త్రీ పురుషులు 20-8-78 లోగా స్వ లిఖించిన రెండు కవర్లతో దరఖాస్తు చేయండి. వయస్సు, విద్య నియమం లేదు మంచి జీతం-ఇతర అలవెన్సులు.
'పండిత'
19/90, బాలాజీ నగర్, నెల్లూరు.

హరికథలు బుర్రకథలు
నవరసభరితముగా చెప్పబడును.
హరికథాగాన సరస్వతి శ్రోత్రానంద వర్ధిని బిరుదాంకితురాలు కుమారి
టి. సి. తారాకుమారి
భాగవతారిణి
తారాసిస్టర్స్ బుర్రకథ దళం
శ్రీ వాసవి దేవస్థానం ఎదురుగా మేడపైన
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2.


Office of the Superintending Engineer, I & P D
Irrigation Circle Nellore.
Government of Andhra Pradesh
Irrigation & Power Department

### Amendment to Chit Tender

Notice No. 5/77-78

Sub : Irrigation-Minor-Nellore Dt.,-Atmakur Tq. Improvements to Kupparappadu Tank- Regarding.

Ref: 1. This Office Chit Tender Notice No. 5/77-78 (communicated in this office Lr. No. 1074 G1/1-7-78).
2. Amendment issued in this office Lr. No. 1248 G1/22-7-78.

The Tenders called for in this office Chit Tender Notice No. 5/77-78 for the above work are postponed to sine-die.

N. CHEND RAJU,
Suptg. Engr. (A/C) Irrn. Circle,
NELLORE.


శ్రీ లక్ష్మీనృసింహాయనమః

శ్రీ లక్ష్మీదేవి లక్షార్చనలు

వేదగిరిపై శ్రీ ఆదిలక్ష్మీదేవికి ఐదు శ్రావణ శుక్రవారములు ఈ నెల 4, 11, 18, 25, సెప్టెంబర్ 1 లలో ఐదు లక్షార్చనలు జరుగును. భక్తమహాశయులెల్లరూ ఈ సదవకాశమును చక్కగా వినియోగించుకొని, శ్రీ అమ్మవారిని దర్శించి, సేవించి, శ్రీ లక్ష్మీ అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కాగోరుచున్నాము.

తే 18-8-78ది ఆదివారం యస్. రత్నమ్మ
రిటైర్డ్ హెడ్మిస్ట్రెస్ గారు పూలు, కుంకుమ సమర్పణ,

గమనిక : భక్తుల సౌకర్యార్థం ఆత్మకూరు బస్టాండునుండి ప్రత్యేకంగా ఆర్. టి. సి. బస్సు నేరుగా కొండపైకి రోజంతా ప్రతి రెండు గంటలకొకసారి తిరుగును, గమనింపకోరిక.

నరసింహాలకొండ
ఇట్లు,
లక్షార్చనల కమిటీ.

Dear Friends,

VISIT OUR

NEW

Graviera & Gwalior
SHOW - ROOM

For SUITING & SHIRTING

TERENESHO

AT 416, TRUNK ROAD

TERENESHO
NELLORE.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore- (A. P.)